# కర్నూలు | నంద్యాల

# వార్త

10 ఏప్రిల్, 2025 గురువారం పేజీలు 4


## మౌఖీక రొమ్ము, సర్వికల్ క్యాన్సర్ల కొరకు స్కీనింగ్ చేస్తారు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మౌఖీక రొమ్ము రొమ్ము మరియు సర్వికల్ క్యాన్సర్ల కొరకు స్కీనింగ్ చేస్తారని అనుమానిత కేసులను ప్రాథమిక పట్టణ ఆరోగ్యకేంద్ర మెడికల్ అఫీసర్‌కు పంపడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందలి స్టేట్‌క్యాన్సర్ సెంటర్‌ను సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా వారు పిసి అండ్ పిఎన్‌డిటి కొత్త రిజిస్ట్రేషన్‌లో భాగంగా స్కానింగ్ గదిని తనిఖీచేసి స్కానింగ్ మిషన్‌కు సంబంధించిన పత్రాలు మరియు వైద్య సర్టిఫికెట్లను పరిశీలించడం జరిగింది. ప్రతి అనుమానిత కేసులను స్పెషలిస్టు వైద్యులచే పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయిన కేసులకు అవసరమైన చికిత్సలు అందించబడునని తెలిపారు. ఈకార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ డైరెక్టర్ ప్రకాష్, రెడియాలజిస్టు డాక్టర్ దిలీప్‌కుమార్, డిఈఎంఓ శ్రీనివాసులు శెట్టి, కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు, డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుంభోత్సవం సందర్బంగా..
## అమ్మవారి అర్జిత సేవలు నిలుపుదల

**శ్రీశైలం ప్రాజెక్టు, ఏప్రిల్09, ప్రభాతవార్త :** ఏప్రిల్ 15వ తేదిన శ్రీగిరి క్షేత్రంలో శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి వార్షిక కుంభోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేయడం జరుగుతుందని శ్రీశైలందేవ స్థానం ఈఓ యం.శ్రీనివాస రావు తెలిపారు. ఉత్సవ సంబంధి విశేషపూజల న్నింటిని



అమ్మవారికి ఏకాంతంగానే నిర్వహించడం సంప్రదాయం. ఈ కారణంగా ఆరోజు రాత్రి గం.7.00ల నుండి 9.00ల వరకు మాత్రమే భక్తులను అమ్మవారి దర్శనంకు అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఇక కుంభోత్సవం రోజున స్వామివారి ఆలయంలో ఆర్జితసేవలు మధ్యాహ్నం వరకు మాత్రమే నిర్వహించబడుతాయని చెప్పారు. అదే విధంగా కుంభోత్సవం రోజు సాయంత్రం నుండి శ్రీస్వామివారి దర్శనం ఆర్జితసేవలను నిలుపుదల చేయడం జరుగుతుందని వివరించారు. కాగా కుంభోత్సవం మరుసటి రోజున అనగా ఏప్రిల్ 16న ఉదయం 7.00 నుండి ఉభయ దేవాలయాలలో దర్శనాలు, ఆర్జిత సేవలు నిర్వహించబడుతాయని తెలిపారు.

**కుంభోత్సవం రోజున కల్యాణోత్సవం నిలుపుదల:** ఎప్పటివలెనే ఈ కుంభోత్సం సందర్భంగా ఏప్రిల్ 15వ తేదిన శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం మరియు ఏకాంతసేవ కూడా నిలుపుదల చేయబడుతాయి.

**జంతుబలి నిషేధ:** ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ చట్టాన్ని అనుసరించి శ్రీశైలక్షేత్ర పరిదిలో పక్షి/జంతు బలులు మరియు జీవహింసను పూర్తిగా నిషేధించడమైనది. కావున ఎవరైన క్షేత్రపరిదిలో పక్షి/జంతుబలులు చేసిన ఎడల ఆంధ్రప్రదేశ్ పక్షి మరియు జంతు బలుల నిషేద చట్టం ప్రకారంగా తగు చర్యలు తీసుకోబడుతాయిని తెలిపారు.

## ప్రజాదర్బార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి ఎన్ఎండి.ఫరూక్

**: మంత్రి ఎన్ఎండి.ఫరూక్, పార్టీ పరిశీలకులు పోతురాజురవికుమార్**



**నంద్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్‌టాకీస్) ఆవరణంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండిఫరూక్, నంద్యాల తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పోతురాజు రవికుమార్‌లు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్, పోతురాజు రవికుమార్‌లు మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక అంశాలపై అర్జీలను ప్రజల నుంచి స్వయంగా స్వీకరించామన్నారు. ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విని వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. ప్రతి బుధవారం ఒక మండలకేంద్రంలో జరిగే ప్రజాదర్బార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు తామన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని విమర్శించారు.

**టిడిపిముఖ్య అనుచరులతో సమావేశమైన పరిశీలకులు పోతురాజురవికుమార్:** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్‌టాకీస్) నందు టిడిపి ముఖ్యనాయకులు, వార్డు ఇంచార్జిలతో నంద్యాల టిడిపి పరిశీలకులు పోతురాజురవికుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోతురాజు రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కెఎస్ఎస్(కుటుంబసాధికార సారధులు) తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరు కెఎస్ఎస్ సభ్యులుగానే ఉండాలన్నారు. క్లస్టర్.. యూనిట్..బూత్ కమిటీల్లో ఏదో ఒక దానికి కన్వీనర్‌గా ఉండాలన్నారు. ఉదాహరణకు తాను తన నియోజకవర్గంలో కెఎస్ఎస్ సభ్యుడి ఉండి పార్టీకి మెజార్టీ సాధిస్తేనే ఎన్నికల్లో పోటీకి అర్హుడను అన్నారు. పురుషులతో పాటు మహిళల నాయకత్వం సమానంగా పెరగాలని చంద్రబాబునాయుడు సూచించినట్లు తెలిపారు. కెఎస్ఎస్‌లుగా వారికి కేటాయించిన 60మంది బాగోగులను కెఎస్ఎస్ సభ్యులు పట్టించుకోవాలని సూచించారు.

## ఇందూరి ప్రభాకర్‌రెడ్డి హత్యయత్నం కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** శిరివెళ్ల పిఎస్ పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో ఈనెల 5న ఇందూరి ప్రతాపరెడ్డిపై హత్యయత్నం చేసిన ఇద్దరిని అరెస్టుచేశామని వారికి సహకరించిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ముద్దాలను కనబరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శిరివెళ్ళ పిఎస్ పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో ఈనెల 5న బాధితుడు ఇందూరు ప్రతాపరెడ్డి శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలోకి పూజ నిమిత్తం వెళ్లగా అదేగ్రామానికి చెందిన ఏ-1 నిందితుడు గంగదాసరి రవీచంద్రారెడ్డి, సంజామల మండలం పెరుసోముల గ్రామానికి చెందిన ఏ-2 నిందితుడు సంధ్యపోగుల పక్కీరయ్యలు వేటకొడవళ్ళతో ఇందూరు ప్రతాప్‌రెడ్డిపై హత్యప్రయత్నం చేశారన్నారు. అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు నిందితులు పారిపోవడానికి సహకరించారని ఈ గొడవలు గ్రామంలో అధిపత్యం చేలాయించడం కోసం గల పాత కక్షలే కారణమని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, శిరివెళ్ళ సిఐ వంశీధర్, శిరివెళ్ళ ఎస్ఐ చిన్నపీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ స్థలం.. కబ్జా..!

- మూడు రూములు నిర్మించిన ఓ డాక్టర్ ప్రబుద్దుడు!!
- బాడుగకు ఇచ్చే ప్రయత్నం



**నంద్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ప్రతినిధి** ఒక డాక్టర్ ప్రబుద్దుడు ఏకంగా మున్సిపల్ స్థలాన్ని కబ్జాచేసి దర్జాగా మూడురూములు నిర్మాణం చేశారు. నిర్మించిన రూములకు షట్టర్లు వేసి బాడుగలకు ఇచ్చే ప్రయత్నంలో భాగంగా టులెట్ బోర్డు పెట్టారు. కళ్లెదుటే ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు కళ్లు మూసుకున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. టులెట్ బోర్డు పెట్టాక మున్సిపల్ అధికారులు చలించకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇంకో విచిత్రమేమంటే టులెట్ బోర్డు చూసి ఫోన్ చేయగా ఆ ప్రాంతంలో అధికంగా అసాంఘిక కార్యకలాపాలు సాగుతుండటంతో తానే నిర్మించానని ఓ డాక్టర్ ధీమాగా చెప్పడం విశేషం. అయితే ప్రశ్నించడమే తరువాయి టులెట్ బోర్డును డాక్టర్ మాయం చేశారు. డాక్టరును ప్రశ్నించినందుకు అధికారపార్టీకి చెందిన ఓ వార్డు ఇంచార్జి ఫోన్‌కాల్ చేసి బెదిరించినట్లు సమాచారం. మున్సిపాల్టీకి చెందిన స్థలంలో మూడు గదులకు మూడు షెట్టర్లను నిర్మించి బాడుగలకు ఇవ్వగలిగిన డాక్టర్ గొప్పవాడా? ఇంత తతంగం జరుగుతుంటే చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపాల్టీ అధికారులు గొప్పవారా ? అని నంద్యాల పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక.. కార్యక్రమంలో ఎమ్మెల్యే చరితారెడ్డి



**కల్లూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. బుధవారం కర్నూలు మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్) కార్య క్రమం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈసందర భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సమస్యలను సంబంధిత అధికారులకు జారీచేసి ప్రజల సమస్యలను వెంటనే త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా అదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలియజేయండి.. పరిష్కరిస్తాం

**- టిడిపి ఇంఛార్జ్ రాఘువేంద్రరెడ్డి**



**మంత్రాలయం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అభ్యంతరం లేకుండా తమకు తెలియజేయాలని తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘువేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం పార్టీ కార్యాలయంలో మీకోసం ప్రజాసమస్యల పరిష్కార వేదికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ, పంచాయతీకి సంబంధించిన ప్రజా వినతులను స్వీకరించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరి స్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల గొడం పాయింట్ తనిఖీ

**ఆదోని ఏప్రిల్ 9 ప్రభాతవార్త.** ఆదోని పౌర సరఫరాల గొదం పాయింటను బుధవారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ గొదంలో ఉన్న రేషన్



నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే పక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దారు రవీంద్ర రెడ్డి, (ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్) అసిస్టెంట్ మేనేజర్ అకౌంట్స్ షకీలా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## కాలువ పాలైన.. మంచినీటి పైపులు

- 8ఏళ్లుగా ఎవ్వరు పట్టించుకోని వైనం
- రూ.3లక్షల ప్రజాధనం వృధా
- వాటర్‌వర్క్స అధికారులు, ఫిట్టర్ల నిర్లక్ష్యమే కారణమా?



**నంద్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల మున్సిపాల్టీలో మంచినీటి పైపులు కాలువ పాలైనా పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా అధికారగణం పట్టించుకోకపోవడంతో ప్రజాధనం వృధాగా మారుతున్నదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రత్యక్షంగా పైపులు కనిపిస్తున్నా ఎవరు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నిస్తున్నారు. నంద్యాల మున్సిపాల్టీలోని వాటర్‌వర్క్స అధికారులు, ఫిట్టర్ల నిర్లక్ష్యమే ఇందుకు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.3లక్షల విలువచేసే పైపులు 8సంవత్సరాలుగా కాలువలోనే ఉన్నాయని పరిసర ప్రాంత ప్రజలు చెబుతున్నారు. సచివాలయం సిబ్బంది ఏమిచేస్తున్నారో



తెలియని అయోమయపరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే.. . స్టేట్‌బ్యాంకు కాలనీ పిజి కళాశాల సమీపంలో గత ఎనిమిది సంవత్సరాలుగా మంచినీటిపైపులు కాలువలో ఉన్నాయి. కొన్నిప్రాంతాల్లో పైపులు ఏర్పాటుచేసేందుకు మున్సిపల్ అధికారులు పైపులను అక్కడక్కడ ఉంచారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల పగిలి పోయిన పైపుల స్థానంలో కొత్తపైపులు ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలోనే స్టేట్‌బ్యాంకు కాలనీలో వివిధ ప్రాంతల్లో పైపలు మార్చారు. పిజి కళాశాల సమీపంలో మిగిలిన మంచినీటిపైపులు మున్సిపల్ కార్యాలయానికి తరలించకపోవడంతో కాలువలో దర్శనమిస్తున్నాయి. ఎనిమిది సంవత్సరాలుగా కాలువలోనే పైపులు ఉండటాన్ని చూస్తున్నామని ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో వాటర్‌వర్క్స అధికారులు, ఫిట్టర్లకు పైపుల గురించి చెపినా మీవి కాదు కదా అనే నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని ప్రజలు తెలియజేశారు. తర్వాత సచివాలయంలో చెప్పాలని సూచించడంతో అక్కడ ఎవరు ఉండరని, ఉన్నా ఊ అనే సమాధానం తప్ప స్పందన లేదని తెలుస్తుంది. పేరుకే సచివాలయాలు సమస్య ఏమి చెప్పినా స్పందించే వారు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలో నుంచి పైపులను బయటకు మున్సిపల్ కార్యాలయానికి తరలించి అవసరమైన చోట వినియోగించాలని పలువురు సూచిస్తున్నారు.

## కల్వకుర్తి-నంద్యాల 167కే త్వరలో జాతీయ రహదారి పనులు

**: కొత్తపల్లి మండలంలో 80శాతం రైతుల ఖాతాలలో నష్టపరిహారం జమ**

**: ఏపి, తెలంగాణ రెండు రాష్ట్రాల సరిహద్దులో త్వరలోనే పనులు**

**: తహశీల్దార్ ఉమారాణి పర్యవేక్షణలో వేగవంతం**





**ఆత్మకూరు(కొత్తపల్లి), ఏప్రిల్09, ప్రభాతవార్త:** ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల మద్యలో తీగల బిడ్జితో పాటు జాతీయ రహదారి పనులను కొనసాగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇది వరకే ప్రణాళిక సిద్ధం చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు 167కే జాతీయ రహదారి పనుల ప్రారంభానికి రైతుల నుంచి సేకరించిన భూమి 290 ఎకరాల విస్తీర్ణం గుర్తించి దాదాపు 26కి.మీ మేరా ఆ మండలం మీదుగా జాతీయ రహదారి పనులను శరవేగంగా కొనసాగించనున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి మండల తహశీల్దార్ ఉమారాణి ఆద్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో అందరి రైతులకు నష్టపరిహారం చెల్లించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోని 80శాతం పూర్తి చేసిన్నట్లు సమాచారం. మరో 20శాతం పెండింగ్‌లో ఉన్న రైతుల భూముల వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. జాతీయ రహదారి పనుల కోసం భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు చేస్తున్న నేపధ్యంలో దాదాపు 230మంది రైతుల పట్టా భూములు గుర్తించి దాదాపు 60ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమిని గుర్తించిన్నట్లు రెవెన్యూ అధికారుల అంచనాలు కొనసాగుతున్నాయి. మొత్తం 13 రెవెన్యూ గ్రామాలు ఉండగా అందులో 7 రెవెన్యూ గ్రామాల మద్యలో ఈ జాతీయ రహదారి పనులను కొనసాగుతున్నాయి. కొత్తపల్లి మండలం సరిహద్దు అయిన సిద్దేశ్వరం గ్రామం నుంచి దుద్యాల పోలిమేర చివరి వరకు జాతీయ రహదారి విస్తీర్ణ పనులు చేపట్టే విదంగా రెవెన్యూశాఖ అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసిన్నట్లు తెలసింది. కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు ఈ పనులు కొనసాగితే తిరుపతికి వెళ్లే భక్తులకు దూర ప్రయాణం తగ్గి త్వరలోనే తమ మొక్కులు చెల్లించుకుంటారనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ రహదారి విస్తీర్ణ పనులు చేపట్టాలని స్వకారం చుట్టింది. నల్లమల అటవీ ప్రాంతం పరిధిలోని కృష్ణనది తీర సమీపంలోని కపిలేశ్వరం, మాడుగుల, ముసలమడుగు, సింగరాజుపల్లె, గోకవరం, దుద్యాల దాదాపు 7 గ్రామాల మద్యలో ఈ జాతీయ రహదారుల పనులు త్వరలోనే ప్రారంభం కావడంతో రాకపోకలకు సుదూరా ప్రయాణం తగ్గనుంది.

కొత్తపల్లి మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన 8నెలలోనే రైతులకు అన్ని విదాలుగా రెవెన్యూ సేవలు అందించిన ఉమారాణి... ఎన్‌డిఏ ప్రభుత్వంలో రెవెన్యూశాఖలో జరిగిన సాదారణ బదిలీలో కొత్తపల్లి మండల తహశీల్దార్‌గా ఉమారాణి బాధ్యతలు చేపట్టిన 8నెలలోనే ఆ మండలంలో రైతుల సమస్యలపై ప్రత్యేక సేవలు అందించారు. ముఖ్యంగా వివాదస్పదంగా ఉన్న భూ సమస్యలు ఆన్‌లైన్ నమోదు పక్రియ రెవెన్యూ గ్రామ సభలు రి సర్వే పనులతో పాటు కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు 167కే జాతీయ రహదారి సర్వే పనులను వేగవంతంగా కొనసాగించారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై ప్రజలకు, రైతులకు అన్ని విదాలుగా తహశీల్దార్ ఉమారాణి అందించిన సేవలపై రైతులు పలువురు హర్శం వ్యక్తం చేస్తున్నారు.



## పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కోరారు. బుధవారం పాములపాడు మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ అదిష్టానం అదేశాల మరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషిచేయాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా విభేదాలు ఉంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు. ఎల్లవేళల కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని సమస్యలు ఉంటే నాదృష్టికి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు హరి సరోత్తమ రావు, రవీంద్రనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, మధుసూధన్‌రావు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**బాధితకుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ:** ఇస్కాల గ్రామానికి చెందిన నాగమణి కుటుంబానికి రూ.23,920ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అందజేశారు.

## నేడు నందికొట్కూరుకు ఫుడ్ కమీషన్ చైర్మన్ రాక

**నందికొట్కూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయప్రతాపరెడ్డి ఈ నెల 10వ తేదీ నంద్యాల జిల్లాలో పర్యటనలో భాగంగా నంది



కొట్కూరుకు వస్తున్నట్లు సంభంధిత అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు బీసీ హాస్టల్ అలాగే అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి శ్రీశైలం బయలుదేరుతారని అధికారులు తెలిపారు.

# వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సేవలు చిరస్మరణీయం - టంగుటూరి శీనయ్య

- అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహకారం
- బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో 11మందికి లక్ష రూపాయలు విలువచేసే చెక్కుల పంపిణీ
- పేద ప్రజలకు సేవ చేయడంంలో బీసీ కుటుంబం ముందుంటుంది



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్9, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సేవలు చిరస్మరణీయమని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. ఈ మేరకు బనగానపల్లె నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన పేద ప్రజలు వివిధ రకాల రోగాలతో ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుని ఇంటి దగ్గర ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారిని గుర్తించి వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రొయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా 11 మందికి లక్ష రూపాయలు విలువ చేసే చెక్కులు అందజేశారు. మంతెన వెంకటరామరాజు చేస్తున్నటువంటి సేవలు చాలా గొప్పవని బీసీ ఇందిరారెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా వారు ఎన్నో సేవలు అందించాలని గతంలో కూడా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ఉపకార వేతనాలు మరియు కరోనా కష్టకాలంలో ఆర్థిక సహకారం చేయడం జరిగిందని బీసీ ఇందిరారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న టంగుటూరి శీనయ్యకు, పెండేకంటి రమణకుమార్‌లకు బీసీ ఇందిరారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పేదలకు సేవ చేసేందుకు బీసీ కుటుంబం ముందుంటుంది :** టంగుటూరి శీనయ్య

పేద ప్రజలకు సేవ చేసేందుకు బీసీ కుటుంబం ఎల్లప్పుడు ముందుంటుందని టంగుటూరి శీనయ్య అన్నారు. నిత్యం ప్రజల సంక్షేమం, అభివృద్ధి పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరితపిస్తుంటారని టంగుటూరి శీనయ్య గుర్తు చేశారు. అలాగే పార్టీలకు అతీతంగా వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు.

## చోరీ కేసు నిందితులు అరెస్ట్-రిమాండ్

**హాలహర్వి, ఏప్రిల్09, ప్రభాతవార్త:** మండలంలోని అమృతాపురం సమీపంలో వెలిసిన శ్రీ టోపీ మారెమ్మవ్వ ఆలయంలో గతనెల 17వ తేదీన హుండీ చోరీ జరిగింది. హుండీ చోరీ కేసు నిందితులను హాలహర్వి ఎస్ఐ చంద్ర, పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితులు బళ్లారి జిల్లా చేరుకుంట గ్రామానికి చెందిన కర్ణ చారి, సోమశేఖర్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా వారు హుండీ చోరీ చేసినట్లు తేలిందన్నారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ చెప్పారు. నిందితుల నుంచి రూ.2 లక్షలు రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు

-ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య గుర్తింపుకార్డు - ఏవో

**వెలుగోడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** వెలుగోడు మండల స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల ప్రదర్శనను ఏవో పవన్‌కుమార్, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డిలు బుధవారం పరిశీలించి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కావునా వ్యవసాయ భూములు కలిగిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో రైతులు రిజిస్ట్రేషన్‌చేసుకోవాలన్నారు. మండలంలోని వెలుగోడు గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయపద్ధతుల్లో సాగుచేసిన కూరగాయలు ఆహారోత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యను తగ్గించి ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్డి మురారి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జనార్ధన్ శ్రీనివాసులు, శివమ్మ, రామయ్య, తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్09,ప్రభాతవార్త

లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి,దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచా మృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం,పుష్పోదకం,బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల పార్య పుస్తకాల పంపిణీ : ప్రిన్సిపల్ ప్రవీణ.



**హోళగుంద ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ మధ్యకాలంలోనే పదవ తరగతి పరీక్షలను రాసిన విద్యార్థులు పరీక్ష ఫలితాల కోసం ఎదురు చూడకుండా కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చని ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు. ఈ నేపథ్యంలోనే కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం వచ్చిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. అలాగే మరి కొంతమంది విద్యార్థులు పదవ తరగతి ఫలితాలు రాకమునుపే కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఈ చదవకాశాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి పొలాల్లోకి వెళ్లిన బస్సు..

- తప్పిన ప్రమాదం



**హాలహర్వి, ఏప్రిల్09, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన హాలహర్వి సమీపంలో ఆదోని నుంచి బళ్లారి వైపు వెళ్లే ప్రయివేట్ బస్సు బుధవారం అదుపు తప్పి పొలాల్లోకి వెళ్లింది. బస్సుకు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పొలాల్లోకి వెళ్లినట్లు డ్రైవర్ తెలిపాడు. కొంతమంది ప్రయాణికులకు చిన్నచిన్న గాయాలయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## టీడీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదు

- టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి



**కొలిమిగుండ్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** టీడీపీ ప్రభుత్వం వైసీపీ శ్రేణుల పై కక్షసాధింపు చర్యలకు పాల్పడడంలేదని కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మూలే రామేశ్వరరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ నాయకుల పై కక్ష సాధింపు చర్యలకు టీడీపీ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించడం తగదన్నారు. గ్రామాల్లోని ప్రజలు కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం గడపాలన్నదే రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ధ్యేయమన్నారు. టీడీపీ ప్రభుత్వం పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటుందని ఆరోపించడం సమంజసంకాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌లు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నారని ఈ విషయం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకోవాలని సూచించారు. సూపర్‌సిక్స్ పథకాలు ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్న టీడీపీ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వాన్ని విమర్శించడం వైసీపీ నాయకులకు అలవాటైపోయిందన్నారు. గ్రామాల్లోని ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా జీవించాలన్నదిమంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నిర్ణయించుకున్నారని మూలే రామేశ్వరరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.లక్ష్మిరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, అంబటి జయలక్ష్మిరెడ్డి, కృష్ణ రంగారెడ్డి, మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న రాయలసీమ అనుబంధ బిఇడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాయలసీమ యూనివర్శిటి అనుబంధ బిఇడి కళాశాలల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి ఎస్ నాగార్జునలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వర్శిటిలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటి పరిధిలో ఉన్న అనుబంధ బిఇడి కళాశాలల్లో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో రాయలసీమ యూనివర్శిటి అధికారులు పూర్తి వైఫల్యం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నామమాత్రంగా భవనాలు ఉన్నాయని వాటిని చూపిస్తు అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలల్లో ఏమాత్రం కూడ బోధన బోధనేతర సిబ్బంది లేకుండా తరగతులు నిర్వహించకుండా నడుపుతూ యూనివర్శిటి నుంచి వెరిఫికేషన్‌కు వచ్చినప్పుడు వర్శిటి అధికారులకు కాసులు ఇచ్చి పంపిస్తున్నారన్నారు. బిఈడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌కి పలుమార్లు విన్నపించినప్పటికి ఏమాత్రం స్పందించడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వర్శిటి అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న బిఈడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష అందోళనలకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈసమావేశంలో ఏఐఎస్ఎఫ్ వర్శిటి నాయకులు ఈశ్వర్,యశ్వంత్, పవన్, ఏఐఎస్ఏ నాయకులు సునీల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం సందర్భంగా గజ్జెహళ్లిలో ముమ్మరంగా శానిటేషన్ పనులు

**హుళగుంద ఏప్రిల్ 9ప్రభాతవార్త:** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అరుబట్ల నాగమ్మ అధ్యర్యంలో మురికి కాలువలు, చెత్తాచెదరం లేకుండా, జెసిబి సహాయంతో పలు ట్రాక్టర్ల ద్వారా మురికిని బయటకి తరలించి,డ్రైనేజీలన్ని శుభ్రం చేయటం జరిగిందని సర్పంచ్ తనయుడు గిరిమల్ల అన్నారు ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ గ్రామంలోని వీధి వీధుల్లో సర్పంచ్ తనయుడు గిరిమల్ల, పంచాయతీ సెక్రటరీ ఏ,రంగస్వామి సందర్శించి,ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు వివిధ గ్రామాల ప్రజల ఆరాధ్య దైవమైన గజ్జహళ్ళి శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవం శనివారం12,13,14న ఘనంగా జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు సందర్భంగా కొత్త వీధిలైట్లను అమర్చడం జరిగిందని, గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా గత మూడు రోజులుగా గజ్జెహళ్లి గ్రామంలో పారిశుద్ధ పనులు ఉమ్మరంగా జరుగుతున్నాయని, గ్రామంలోని ప్రతి ఒక్కరి ఇంట్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ తనయుడు గిరిమల్ల, రంగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సెక్రటరీ రంగస్వామి, సర్పంచ్ తనయుడు గిరిమల్ల, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పూజారి రామలింగ, స్కూల్ చైర్మన్ శేషప్ప, దాసరి రాము, డీలర్ పంపాపతి, హరిజన ఉమేష్ పూజారి,జనసేన తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించండి - డీఎల్‌పీవో

**బేతంచెర్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** ఉద్యోగులు ప్రతిఒక్కరు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని డోన్ డీఎల్‌పీవో నరసింహారెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని 1,5 సచివాలయాలను ఆయన ఎంపిడివో ఫజల్ రహిమాన్, నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్‌లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల్లోని సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించడం జరిగింది. జియో ట్యాగింగ్, ఆధార్‌లేని చిన్నారులకు ఆధార్ కార్డులు ఇవ్వడం, మరణించిన వారి వివరాలను సేకరించి నమోదు చేయడం వంటి అంశాల పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు పూర్తిచేసి రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయనతోపాటు సచివాలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్09,ప్రభాతవార్త

లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**ఆదోని రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త.** ఉపాధి కూలీలకు ఏడు వారాల పెండింగ్ వేతనాలు తక్షణమే వారి ఖాతాలోకి జమ చేయాలి అలాగే వసతులు కల్పించాలి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఈదినం ఆదోని మండలం ఆరేకల్ గ్రామము లో సుమారుగా 200 మంది కూలీలు ఉపాధిపనులకు వెళుతున్నారు అయితే 7 నుండి 9 వారాలు వరకు వేతనాలు అందక పోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అలాగే మంచినీటి వసతి లేదు నీడకొరకు టెంట్లు ఏర్పాట్లు లేవు మజ్జిగ పంపిణీ చేయడం లేదు వీటితో పాటు గడ్డపార్లు చెలికలు తదితర ముడిసరుకులు కూలీలకు ఇవ్వడం లేదు అంతేకాదు 10 గంటల తరువాత ఎండలు ఎక్కువ ఉండటం వల్ల వడ దెబ్బలు వచ్చే అవకాశం ఉంది ఇన్ని కష్టాలు తట్టుకొని పనిచేస్తే 200 రూపాయలు కూడా వేతనం అందడం లేదు నేల గట్టిగ ఉండటం కూడా మరొక కారణం వీటన్నిటివల్ల వలసలు ఆగడం లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మండల్ కార్యదర్శి టీ అయ్యప్పలు అన్నారు ఇప్పటికైనా కనీసం వేతనం 307 రూపాయలు కంటే తక్కువ కాకుండా వేతనం అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు 15 రోజులు కు ఒక సారి వేతనాలు చెల్లించాలి మౌలిక్వసతులు కల్పించాలి ఉపాధి కూలీల సమస్యల పై ప్రజాప్రతినిధులు స్పందించాలని లేకపోతే ఆందోళనలు చేపడతామన్నారు

## ఈనెల 30వ తేదిల్లోగా పన్నులు చెల్లిస్తే 5శాతం రాయితీ

**బేతంచెర్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** నగర పంచాయతీ పరిధిలోని ఇల్లు, ఖాళీ స్థలాల పన్నులను ఈనెల 30వ తేదిలోగా చెల్లిస్తే 5శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికిగాను ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పై పన్నులు చెల్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా వెసులుబాటు కల్పించిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

## మే 10న జాతీయ మెగాలోక్ అదాలత్..

- రాజీనే రాజమార్గం...- జడ్జి పి.జె.సుధ
- కేసుల పరిష్కారానికి లోక్అదాలత్ ఒక సువర్ణావకాశం

**ఆదోనిలీగల్, ఏప్రిల్09, ప్రభాతవార్త;** మే నెల 10తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని స్థానిక కోర్టులో నిర్వహిస్తున్నట్లు ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తెలిపారు. బుధవారం జడ్జి ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాజీనే రాజమార్గమని, కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సువర్ణావకాశమని చెప్పారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిని క్రిమినల్ కేసులను, సివిల్ కేసులు, భరణం కేసులు, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కక్ష్యిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టిడ్కో సముదాయానికి బస్సు సర్వీసు ఏర్పాటు

- ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫిక్



**ఆదోనిలీగల్, ఏప్రిల్09, ప్రభాతవార్త;** ఆదోని పట్టణశివారులోని శిరుగుప్ప రహదారిలో ఉన్న టిడ్కో సముదాయంకు ప్రతిరోజూ ఒక బస్సు సర్వీసును నడుపుతున్నట్లు ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫిక్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఆర్ఎం ఆదేశాల మేరకు బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆదోని ఆర్టీసీ డిపో నుంచి గొనెహాల్ వైపు వెళ్లే బస్సు టిడ్కో సముదాయం వద్దకు ఉదయం ఒక ట్రిప్పు, సాయంత్రం ఒక ట్రిప్పు ఆ మార్గంలో నడుస్తుందన్నారు. ఉదయం 7;30 గంటలకు, సాయంత్రం 5;30 గంటలకు ప్రజలకు సర్వీసు అందుబాటులో ఉంటుందన్నారు. టిడ్కో సముదాయంలో నివసించే ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహానికి టీడీపీ ఇన్‌చార్జి రూ.50 వేలు విరాళం అందజేత



**కౌతాళం, ఏప్రిల్09, ప్రభాతవార్త;** మండలంలోని వల్లూరు గ్రామంలో నూతన శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహానికి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారని టీడీపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అడివప్పగౌడ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు వారి వంతుగా విరాళం అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వీరికి శ్రీ జగజ్యోతి బసవేశ్వర ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అనంతరం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి శాలువా కప్పి పూలమాలలతో సన్మానం చేసి, శ్రీ జగజ్యోతి బసవేశ్వర చిత్రపటాన్ని జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆదిబసవరాజ, సిద్ధప్పగౌడ, ముందేగౌడ, పూజారి వీరభద్ర, గంగాధర్‌గౌడ, రాజాగౌడ, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి - సీఐటీయు



**బేతంచెర్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** దేశంలో పేద ప్రజలు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా గుదిబండగా గ్యాస్ సిలిండర్ ధరను పెంచడం హేయమైన చర్య అని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు వై.యల్లయ్య, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మధుశేఖర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పాతబస్టాండ్ నందు సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు, సీఐటీయు మండల అధ్యక్షులు ఎన్.వి.రమణ ఆధ్వర్యంలో సిలిండర్లను పక్కనపెట్టి కట్టెల పొయ్యిని వినియోగించి వంట చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యవసరమైన సరుకుల ధరలను అమాంతంగా పెంచి మధ్యతరగతి, సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. ప్రస్తుతం పేదల కోసం ఉజ్వల పథకం ప్రవేశపెడుతున్నామని ఈ లబ్దిదారులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ పైన రూ.50లు పెంచడం మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్లైందన్నారు. నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించలేకపోగా గ్యాస్ ధరలను పెంచడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీలకు రక్షణ కల్పించే విధంగా మధ్యతరగతి, సామాన్య కుటుంబాల పై భారం మోపడం సరికాదని వారన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీలు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుండడం సరైందికాదని వెంటనే కేంద్ర ం పై ఒత్తిడి తెచ్చే విధంగా ప్రజల పై భారం పడకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు పట్టణ కార్యదర్శి సంజీవుడు, ఎస్.ఖాజా హుస్సేన్, జె.శ్రీనివాసులు, ఆటో తిరుమలేష్, హరినాథ్ శెట్టి, జలంధర్, రాజాబాషా, డబ్బాల హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థికి పాఠశాలలు పున:ప్రారంబమైన వెంటనే కిట్ అందజేస్తాం

**గోనెగండ్ల,ఏప్రిల్,9,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలు పున:ప్రారంభమయిన వెంటనే ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ లను అందజేస్తామని సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకురాలు మాధురి అన్నారు.బుధవారం ఆమె గోనెగండ్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గదులను పరిశీలించారు.కిట్‌లను ఎక్కడ నిలువ చేస్తే భద్రంగా ఉంటాయో రూములను స్థానిక విద్యాశాఖ అధికారులతో కలసి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఇక విద్యార్థికి రవాణా,ప్యాకింగ్ నిమిత్తం రూ.11ఇస్తున్నామని తెలిపారు.గోనెగండ్ల మండలంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కమ్యూనిటీ మెబిలైజింగ్ ఆఫీసర్ తోట శివశంకర్,ఎంఈవోలు నీలకంఠ,రామాంజినేయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జీవనోపాధుల కొరకు ఆర్థిక రుణ ప్రణాళికపై సమావేశం



**కల్లూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** చిన్నటేకూరు గ్రామంలో ఈఆర్థిక సంవత్సరంలో పొదుపు మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న జీవనోపాధుల కొరకు ఆర్థిక రుణ ప్రణాళిక తయారి విధానం అనే దాని మీద ఏవిధంగా సర్వే ఎన్యుమరేటర్స్ చేస్తున్నారని డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పొదుపు మహిళలకు ఉపయోగపడే రుణ ప్రణాళిక తయారి వాటి గురించి సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమలో ఏరియా కో-ఆర్డినేటర్ రెహమాన్, డిపిఎం నుండి హజరత్ ఫైనాన్స్ నుండి నవీన్, పుష్పావతి, ఏపీఎం, సీసీ రాముడు, శారదా, శ్రీదేవి, పొదుపు గ్రూప్ మహిళలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికే తెదేపా గ్రీవెన్స్

**ఆలూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** పట్టణంలోని టిడిపి ఇన్‌చార్జి కార్యాలయంలో సి.ఎం.చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బుధవారం ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించి అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల మండల టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కారించే దిశగా అడుగులు వేస్తామని వారు సూచించారు. అలాగే నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు కేఎస్ఎస్ గ్రూప్లను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,క్లస్టర్లు, ఇన్‌చార్జిలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హోరాహోరీ బండలాగుడు పోటీల్లో విజేతలుగా రాయవరం వృషభరాజములు



**బేతంచెర్ల, ఏప్రిల్9, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని కొలుములపల్లె రహదారిలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిమాత జ్యోతి తిరుణాల మహోత్సవం సందర్భంగా శేషారెడ్డి హైస్కూల్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి పాలపండ్ల వృషభరాజముల బండలాగుడు పోటీల్లో రాయవరం వృషభరాజములు విజేతలుగా నిలిచాయి. బుధవారం జరిగిన ఈ పోటీల్లో పది జతల వృషభరాజములు విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి. ఇందులో తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూలు జిల్లా రాయవరం వృషభరాజములు మొదటి స్థానంలో నిలిచి రూ.50వేలు, బేతంచెర్ల పట్టణానికి చెందిన శేఖర్‌రెడ్డి వృషభరాజములు రెండవ స్థానంలో నిలిచి రూ.40వేలు, బేతంచెర్లకు చెందిన మేకల భానుజా వృషభరాజములు మూడవ స్థానంలో నిలిచి రూ.30వేలు, ఉయ్యాలవాడ ఉప్పరి లక్ష్మిదేవి వృషభరాజములు నాల్గవ స్థానంలో నిలిచి రూ.20వేలను కైవసం చేసుకున్నాయి. అలాగే బనగానపల్లె మండలం రామకృష్ణాపురం నాగేంద్ర వృషభరాజములు ఐదవ స్థానంలో నిలిచి రూ.10వేలు గెలుచుకున్నాయి. బహుమతులను దాతలు, ఆలయ నిర్వాహకులు వృషభరాజముల యజమానులకు అందజేయడం జరిగింది.

## ఐరన్‌బండలో వైభవంగా సుంకులాపరమేశ్వరి,మారెంబామ్మ దేవర



**గోనెగండ్ల,ఏప్రిల్,9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో సుంకులాపరమేశ్వరి,మారెంబామ్మ దేవర మహోత్సవంను భక్తులు,గ్రామ పెద్దలు భక్తి శ్రద్దలతో వైభవంగా చేపట్టారు.ఈ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవ ంగా కన్నుల పండుగగా జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్దలతో మేళతాళాలతో దేవాలయంకు వెళ్లి బోనాలను సమర్పి ంచారు.అంతకు ముందు తెల్లవారుజామున అమ్మవారికి పోతుబలి సమర్పించారు.ఈ దేవర మహోత్సవంకు ఐరన్‌బండ,ఎన్నెకండ్ల గ్రామస్థులే కాక కర్నూలు,బళ్లారి, మహబూబ్‌నగర్,ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మండలంకు చెందిన పలు పార్టీల రాజకీయ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుఖంగా ఉండాలని కోరారు.మధ్యహ్నాం అన్నసంతర్పణ కార్యక్రమం దేవాలయాల దగ్గర భక్తులు చేపట్టారు.సాయంత్రం భజన కార్యక్రమం చేపట్టారు.దేవరలో ఎలాంటి అవాంఛనీచ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పండ్ల తోటలు సాగు చేసే రైతులను గుర్తించండి



**తుగ్గలి,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు ముందుకు వచ్చే రైతులను గుర్తించాలని పత్తికొండ డివిజన్ డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మణ్ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ శిక్షణ భవనంలో జరిగిన సమావేశంలో ఏపిడి లక్ష్మణ్ మాట్లాడుతు 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ బోరు బావులు ఉన్న రైతులు ఎవరైన తోటలో పండ తోటలో సాగు చేసేకునేందుకు ముందుకు వచ్చే రైతులను ఈ నెల ఆఖరులోగా ఎంపిక చేయాలన్నారు. పండ్ల తోటలు సాగు చేయడం వల్ల రైతులకు కలిగే ఉపయోగాలను తెలియజేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనులలో నాణ్యత ఉండే విధంగా పనులు చేయాలన్నారు. పనులు చేసే చోటే మట్టిని అక్కడే వేయడం వల్ల వర్షం వస్తే మరల మట్టి తవ్విన ప్రాంతంలోకే వెళుతుందన్నారు. ప్రస్తుతం వేసవి ఉన్నందున పనులకు కూలీలు త్వరగా వెళ్ళే విధంగా అవగాహన కలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ.విశ్వమోహన్, ఏపిఓ హేసుందర్, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్లు వెంకప్ప, రత్నం,టిఏలు రాజశేఖర్, రామకృష్ణ, అంజి, ఫరిదప్ప, చంద్రశేర్, జయరాం,ఫీల్డు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# బండలాగుడు పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన ఎస్.కొత్తూరు వృషభరాజములు



**పగిడ్యాల, ఏప్రిల్ 9,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాలలో శ్రీరామనవమి పండుగ పురస్కరించుకుని రైతు సంఘం ఆధ్వర్యంలో సీనియర్ విభాగం వృషభరాజముల బండలాగుడు పోటీలను ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఆరుజతల వృషభరాజములు పాల్గొన్నాయని విజేతలకు దాతలచేతులమీదుగా నగదుబహుమతులు అందజేయించినట్లు బుధవారం రైతు సంఘం నాయకులు తెలిపారు. ప్రథమస్థానంలో నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరుబీరంబుల్స్ చెందిన వృషభరాజములు 20 నిముషాలకు 3391 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కర్నాటక రాష్ట్రం రాయచూరు జిల్లా ఫల్కందొడ్డి ఖాజాహుసేన్‌కు చెందిన వృషభరాజములు 3300 అడుగుల దూరం బండను లాగి రెండవ స్థానంలో నిలిచాయి. పగిడ్యాల కోరల సుధాకర్ గౌడుకు చెందిన వృషభరాజములు 3054.11 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి. నంద్యాల మండలం గార్లదిన్నె రామాంజనేయులుకు చెందిన వృషభరాజములు 2604.4 అడుగుల దూరం లాగి నాల్గవస్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి సయ్యద్ కలాంకు చెందిన వృషభరాజములు 2450.1 అడుగుల దూరం లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. ఇసుకపల్లి దూదేకుల దస్తగిరికి చెందిన వృషభ రాజములు 2129.5అడుగుల దూరంలాగి ఆరవ స్థానంలో నిలిచాయి. జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో సీనియర్ విభాగం బండలాడుగు పోటీలను తిలకించేందుకు సమీప గ్రామాల నుండి రైతులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బండలాడుగు పోటీలకు ఏలాంటి అంతరాయం కలుగకుండా భారీకేట్లను ఏర్పాట్లు చేశారు. వృషభరాజములు బండను లాగుతున్న నేపథ్యంలో రైతులు కేకలు వేయడంతో క్రీడామైదానం మారుమ్రోగిపోయింది. మొదటి బహుమతి రూ. 80 (దాతలు : పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, వగిలి శ్రీనివాసులు) రెండవ బహుతి రూ. 60వేలు (దాతలు : కీ.శే.బచ్చు రాఘవరెడ్డి కీ.శే.లక్ష్మిదేవమ్మ, గార్ల కుమారులు బచ్చు శివారెడ్డి, బచ్చు క్రిష్ణారెడ్డి) మూడవ బహుమతి రూ. 40వేలు (దాతలు : కీ.శే.కోరల శేషన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సుధాకర గౌడు,) నాల్గవ బహుమతి రూ. 30వేలు(దాతలు : పగిడ్యాల ఎ.తిమ్మారెడ్డి, రాయపు కిరణ్‌కుమార్ రెడ్డి, అంబటి రామకృష్ణ) ఐదవ బహుమతి రూ. 20 వేలు (దాత : కీ.శే. కోరల శేషన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కోరల సుధాకర్ గౌడు ) ఆరవ బహుమతి రూ. 10వేలు (దాత : పగిడ్యాల మణికంఠ సీడ్స్(ప్రొ.రాముడు) విజేతలైన వృషభరాజముల యజమానులకు దాతల చేతులమీదుగా నగదు బహుమతులను అందజేశారు. వ్యాఖ్యాతలుగా రామనాయుడు, అబ్దుల్ కలాం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, పుల్యాల శివరామిరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, రాయపు వెంకట్రామిరెడ్డి, సిరిగొడు తదితరులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశారు.

## పిఎం సూర్య ఘర్‌పై అవగాహన

**చాగలమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సూర్యఘర్ రూఫ్ టాప్ సోలార్‌పై పంచాయతీ కార్యదర్శి మనోజ్, విఆర్‌ఓలు ఇమామ్‌బాష, సాయినాథ్, బాబయ్య, రాధ ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం చాగలమర్రి సంతమార్కెట్ వద్ద, పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోలార్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోలార్ పలకలు బిగించుకోవడం వల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చునని తెలిపారు. సోలార్ ఏర్పాటుకు సంబంధించి బ్యాంకులో రుణం పొందవచ్చునన్నారు. ఈ మొత్తంలో కొంత సబ్సిడీ పోతుందన్నారు. కిలో వాటు ప్రకారం రేటు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరిగా బండలాగుడు పోటీలు



**కొత్తపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుధవారం గ్రామ పెద్దలు కమిటీ మెంబర్ల అధ్వర్యంలో 6 పళ్ళవిభాగ వృషభాల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఇందులో ఎనిమిది ప్రాంతాలకు చెందిన 11 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. ఈపోటీల్లో మిడుతూరుకు చెందిన సాయి వర్ధన్ వృషభాలు 5100 అడుగుల దురాన్ని లాగి మొదటి బహుమతి రూ.40 వేలు కైవసం చేసుకున్నాయి. తెలంగణ రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లా ఈడిగోనిపల్లికి చెందిన వంశీకృష్ణ గూడెం దొడ్డి గ్రామానికి చెందిన సహాదేవుడుల వృషభాలు జత 4749 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.30 వేలు కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా వైఎస్ఆర్ జిల్లా దాసరి పల్లె గ్రామానికి చెందిన అశోక్ వృషభాలు 4397 అడుగులు లాగి మూడవ బహుమతి రూ.20 వేలు సొంతం చేసుకున్నారు. నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామానికి చెందిన దండు రైడర్స్ వృషభాలు 4108.5 అడుగులు లాగి నాల్గవ బహుమతి రూ.15 వేలు గెలుచుకున్నాయి. జూపాడుబంగ్లాకు చెందిన మహబూబ్ బాషా వృషభాలు 3997 అడుగులు బండను లాగి ఐదవ బహుమతి రూ.10 వేలు గెలుపొందగా, గద్వాల రాముడు వెలుగోడు లోకేశ్వర్‌రెడ్డి బండిఆత్మకూరు వృషభాల జత 3069 అడుగులు లాగి అరవ బహుమతి రూ.5 వేలు సొంతం చేసుకున్నాయి. కొత్తపల్లి మండలం కొక్కెరంచకు చెందిన సిఎం నాగశేషన్న వృషభాలు 7వ బహుమతి రూ.3 వేలు, కొత్తపల్లి మండలం గోకవరం గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి వృషబాలు ఎనిమిదవ బహుమతి, రూ.3 వేలు గెలుపొందాయి. పోటాపోటిన జరిగిన ఈ ఎద్దుల బండలాగుడు పోటీలను వీక్షించేందుకు మండలంలోని అయా గ్రామాల నుండి నియోజకవర్గంలోని మండలాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.

## పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహ్మారించుకోవాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలపై కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి మరింత భారాన్ని వేయడం ధుర్మార్గమని సిపిఎం నాయకులు విమర్శించారు. బుధవారం స్తానిక కొత్తబస్టాండు వద్ద గ్యాస్ సిలెండర్లతో నిరసన తెలిపారు. ఈ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరవు, పక్కీర్‌సాహెబ్,గోపాలకృష్ణ మాట్లాడుతు సామాన్యులు వాడుకునే వంటగ్యాస్ సిలెండర్ ధరను ఒక్కసరిగా రూ.50లు పెంచడం దారుణమని,ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తగ్గించడబం మాని పెంచడంపై వారు మండిపడ్డారు. గ్యాస్ సిలెండర్ ధర పెంపు నిర్ణయాన్ని కేంద్రం వెంటనే ఉపసంహ్మారించుకోవాలని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్‌బాష, బాబు, బాస్కర్, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తర్తూరు జాతర వేళ..ముసిరిన చీకట్లు

**జూపాడుబంగ్లా ప్రబాతవార్త, ఏప్రిల్ 9:**



తర్తూరు జాతరలో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. జాతీయ రహదారి 340సి నుండి తర్తూరు గ్రామంలోకి వెళ్లే రహదారి వెంట వీదిదీపాలు వెలగడం లేదు. దీంతో వాహనదారులు, జాతరకు వెళ్లే పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రీ స్వామి వారి బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభకావడంతో జాతరకు భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుంది. ఈ నెల 13 వతేదిన రంగనాదజస్వామి రదజోత్సవం జరగనుంది. ఈ సందర్బంగా స్వామి వారి దర్శనానికి వేలాది మంది భక్తులు వస్తారు. రోడ్డు వెంట వీధి దీపాలు వెలగపోవడంతో విషసర్పాల భయంతో భక్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జాతరకు వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటికైనా గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి వీదిదీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

## అంగన్‌వాడీల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**– గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం**

**– అంగన్‌వాడీ సూపర్ వైజర్లు**



**ఆదోనిటౌన్, ఏప్రిల్09, ప్రభాతవార్త;** అంగన్‌వాడీల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు రాగిణి, వసంత, సావిత్రి, మహాదేవి, స్వయంప్రభ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని అర్బన్ పరిధిలోని భీరప్పకాలనీ, ఇందిరానగర్, హనుమాన్‌నగర్, వాల్మీకినగర్ లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంపై కాలనీల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులకు 1000 రోజుల సంరక్షణలో భాగంగా గర్భిణులు మొదటి రోజ నుంచి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన ఆహారం, టీకాలు, జాగ్రత్తలు, ఆరోగ్య పరీక్షలు, గంటలోపు ముర్రుపాలు, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు, ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని ప్రజలకు సూచించారు. అంగన్‌వాడీల్లో నమోదు చేసుకున్న గర్భిణీలు, బాలింతలకు బియ్యం, కందిపప్పు, నూనె, పాలు, గుడ్లు, బాల సంజీవిని కిట్స్, అటుకులు, రాగిపిండి, చిక్కీలు, బెల్లం, ఖర్జూరాలు ప్రతినెలా అందజేస్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశీలించుకోవాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది అందించే సేవలను, సలహాలు, సూచనలను పాటించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రమాదేవి, నాగమ్మ, ప్రమీల, ఎస్టీఎస్ స్వరూప్, అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు, ఆశావర్కర్లు, ఎంఎస్‌కేలు అనుపమ, జీవనజ్యోతి, రేణుక, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రెడ్: పైలా వాసుదేవరావు వర్ధంతిని జయప్రదం చేయండి

**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** పోరాటయోదుడు అజ్ఞాత వీరుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహ్ముడు పిలుపు నిచ్చారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో సభల పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 1967నాటి శ్రీకాకుళం పోరాటంలో కామ్రెడ్ పైలా వాసుదేవరావు తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి దోపిడి పీడనకు వ్యతిరేకంగా విప్లవ పోరాటన్ని సాగించారు. పైలా వాసుదేవరావు ఆశయసాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆప్పుడే ఆయనకు నిజమైన నివాళీ అని ఆయన తెలిపారు. ఐఎఫ్‌టియు నాయకులు అరుణ్‌కుమార్,మజీద్‌మియా, ఎం.గోపాల్, ఆర్.శివ, కార్మికులు పాల్గొన్నారు.

## రసాయన మందులను తగ్గించి భూమిని సారవంతం చేసుకోండి

**: పకృతి వ్యవసాయంతోనే అదిక దిగుబడులు**

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 9,ప్రభాతవార్త**



రైతులు వ్యవసాయం చాలా సులభతరము కోసం భూమిలో విపరీతముగా రసాయ మందులు వాడుతున్నారని దానితో భూమి విషపూరితమై దిగుబడులు తగ్గుతున్నాయని వ్యవసాయ అదికారి నిరంజన్ వెలుగు ఎపియం చంద్రశేఖరు చెప్పారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో పకృతి వ్యవసాయ పద్దతులపై అవగామణ కార్యక్రమము వెలుగు ఎపియం చంద్రశేఖరు అద్యక్షతన నిర్వహించారు.ఇందులో పొదుపు మహిళలు విఒబిలు, వెలుగు సిసిలు, అర్‌యస్‌కె ఇంచార్జిలు పాల్గొన్నారు. ఈసందర్భముగా ఎఓ నిరంజన్ వెలుగు ఎపియం చంద్రశేఖరులు మాట్లాడుతూ రైతులు సాగు చేయు పొలాల్లో రసాయ మందులు పురుగు మందులు వినయోగిస్తున్నారని తద్వార అహర దాన్యాలు విషపూరితము అవుతున్నాయని వాటిని తిన్న ప్రజలు వ్యాదుల బారీన పడుత్నారని చెప్పారు.ప్రస్తుతము అనునిత్యము తింటున్న కురగాయలు కూడా పూర్తిగా రసాయ మందులు స్ప్రే చేయడము వల్లపండుతున్నాయని చెప్పారు. ఈమందులు వాడటముతో భూమి పూర్తిగా విషపూరితము అవుతున్నదని చెప్పారు.అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పకృతి వ్యవసాయ పద్దతులపై అవగాహణ పెంచాలని అదేశాలు జారీ చేవారని చెప్పారు. రైతులు 365 రోజులు తమ పొలాలను పంటు పండించే విదముగా చూడాలని కోరారు. ముఖ్యంగా ఈ సేంద్రీయ ఎరువులు వాడకము గురించి ప్రజల్లో విసృత చర్చ జరిపి రైతులను సేంద్రీయ ఎరువులను పకృతి వ్యవసాయ పద్దతులపై మళ్లించే విదముగా అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీనితో గ్రామాల్లో నిత్యము తిరుగుతున్న పొదుపు మహిళలు విఓఎలు, ఇతరులు కూడా నిత్యము వీటి గురించి ప్రచారము చేయాలని కోరారు.

## ముత్తలూరులో పౌష్ఠికాహార పక్షోత్సవం

**రుద్రవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రవరం సెక్టారు ముత్తలూరు గ్రామములోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలలో బుధవారం పౌష్ఠికాహారపక్షోత్సవం నిర్వహించారు. ఏప్రిల్ 8ను ంచి 22వరకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో పక్షోత్సవాలు నాలుగు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్నారు. మొదటిది వెయ్యిరోజుల సంరక్షణపై శ్రద్ద. రెండవది లబ్దిదారులు స్వయంగా నమోదు చేసుకునే విధానం ప్రచారం చేయుట. మూడవది సిఎం, ఎఎం కార్యక్రమం ద్వారా పిల్లలో పౌష్ఠికాహార లోపాన్ని నివారించడం. నాలుగవది పిల్లలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవన శైలి మొదటి 1000రోజుల ప్రాముఖ్యత(గర్భదారణ మొదలు రెండు సంవత్సరముల వయసువరకు). మొదటి 1000రోజులు పిల్లల జీవితంలో అత్యంత ముఖ్యమసైన సమయం, పిల్లల భవిష్యత్తుకు, ఆరోగ్యానికి బలమైన పునాది వేస్తుంది. గర్భవతులు తీసుకోవలసిన పౌష్ఠికాహారం గురించి, ఆరోగ్యపరీక్షలు, బిడ్డపుట్టిన తర్వాత ఆరునెలలోపు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరునెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పౌష్ఠికాహారంపై తీసుకోవలసిన జాగ్రత్తలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.లక్ష్మీదేవి, మహిళాపోలీసు వి.లలితమ్మ, కె.సుస్మితరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్.సుగుణ, బి.రాజకుమారి, కె.రాజేశ్వరి, హెల్పర్లు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి దేవాలయ దర్మకర్తగా చిన్నవెంకటసుబ్బారెడ్డి

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 9,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల పట్టణ ప్రజల అరార్యదైవమైన శ్రీపాండురంగస్వామి దేవాలయానికి దర్మకర్తగా పట్టణానికిచెందిన గుద్దేటి.చిన్నవెంకటసుబ్బారెడ్డి(గుండయ్య)ను నియమించారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి 2024 ఎన్నికల సమయంలో అయన విజయానికి శ్రమించిచన గుండయ్యకు మంత్రి దేవాలయ దర్మకర్తను ఏక గ్రీవముగా ఎంపిక చేశారు.నేడు దేవదాయ శాఖనుండి ఉత్తర్వులు అందాయి. గురువారము అమరావతిలోని దేవదాయ శాఖ పిన్సుపుల్ సెక్రటరీ వద్ద నుండి అదికార ఉత్తర్వులు అందున్నారు.దీనితో ఈ ఏడాది వైశాఖ మాసములో జరుప తలపెట్టిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలను లగ్నపత్రికను దర్మకర్త గుండయ్య సారథ్యంలో వ్రాయనున్నారు. గుండయ్యను దర్మకర్త ఎంపిక చేయడముతో పట్టణప్రజలకు మంత్రి బిసి అబినందనలు తెలిపారు.

## పి.ఎం.సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు



**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో ప్రత్యేక అధికారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ సుబ్రమణ్యంశర్మ, విధ్యుత్ డిఈఈ శ్రీనువాసులు పి.ఎం.సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు పి.ఎం.సూర్య ఘర్ పథకం తో కలిగే లబ్దిని మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.30 వేలు,రూ.60వేలు,రూ.78 వేలు అంటే ఒక కిలోవాట్లు పెట్టుకుంటే రూ.78 వేల వరకు సిబ్సడి గరిష్టంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇవ్వబడుతుందని తెలిపారు.పది మంది తమ పేర్లను నమోదు చేసుకున్నట్లుగా వారు తెలిపారు. పి.ఎం.సూర్యఘర్ ఏర్పాటు చేసుకోవడం వలన వారి యొక్క విధ్యుత్తు్న వారి ఇంటి పై కప్పు పైనేఉత్పత్తి చేసుకొని తద్వారా వాళ్ళు వారి యొక్క విధ్యుత్ బిల్లులను పూర్తిగా తగ్గించుకోవడం ,ఒక వేళ ఎక్కువ సామర్థ్యం ఏర్పాటు చేసుకుంటే ఆ యొక్క ఉత్పత్తి అయిన అదనపు విధ్యుత్‌ను విధ్యుత్‌శాఖ కొనుగోలు చేసి ఒక్క యూనిట్‌కు రెండు తొమ్మిది పైసలు లెక్కన తిరిగి వినియోగదారులకు డిపార్ట్మెంట్ ద్వారా చెల్లించబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ రాములు స్తానికులు పాల్గొన్నారు.

## దామగట్లకు రెగ్యూలర్ డీలర్‌ను నియమించాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో దాదాపు 2వేల రేషన్ కార్డులు రెగ్యులర్ డీలర్ లేక పోవడంతో ప్రజలు చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్ళి రేషన్ తెచ్చకునే పరిస్థితులు నెలకొన్నాయని కావున వెంటనే అధికారులు స్పంధించి రెగ్యులర్ డీలర్‌ను ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం దామగట్ల గ్రామాన్ని వారు పర్యటించారు. ఈ సంధర్భంగా స్తానికులు తమకు రేషన్ అందడంలేదని,ప్రభుత్వం కోటా తగ్గించిందని ఎం.డి.వాహానం బంద్ కావడం, రెగ్యులర్ డీలర్ లేనందున పనులు వదులుకొని ప్రక్క గ్రామాల నుండి తెచ్చుకుంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి సమస్యను పరిష్కారించాలని లేని పక్షంలో రెవెన్యూ కార్యాలయం వద్ద ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాబకాష్.చంద్రకళ, నాగేశ్వరమ్మ, మాబాష తదితరులు పాల్గొన్నారు.

## మెప్మాకు గిన్నీస్ వరల్డ్ రికార్డులు

**నందికొట్కూరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**



ఫ్రాడెక్ట్‌లను అమ్మడం కొనుగోలు చేయడంలో మెప్మాకు మూడు గిన్నీస్ వరల్డ్ రికార్డులు వచ్చినట్లుగా టి.ఎం.సి. శాంతకుమారి తెలిపారు. బుధవారం స్తానిక జైకిసాన్ పార్కులో టి.పి.ఓ. రంగస్వామి గిన్నీస్ బుక్ సర్టిఫికెట్లను మెప్మా సిబ్బందికి, సమాఖ్య ఆర్‌పిలకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు అందరు ఇలాగే కష్టపడి పనిచేసి మరిన్ని రక్డులను సాధించాలన్నారు. సిఓలు అర్చన, జయంతి,డిఇఓ నందకిషోర్, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ శోభాయాత్ర విజయవంతం చేద్దాం



**కర్నూలు విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఈనెల 12న జరిగే వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టి సి మద్దిలేటి, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అమర సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డిలు కోరారు. బుధవారం నగరంలోని శ్రీవరసిద్ధి వినాయక ఘూట్ నందు విశ్వహిందూ పరిషత్ నాయకులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా చుట్టుపక్కల నివసించే అన్ని గ్రామాల్లో ఉండే భక్తులు, హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ నాయకులు ముఖ్యంగా యువకులు ఈశోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, విభాగ్ అధికారి శ్రీ నీలి నరసింహా, బజరంగ్‌దళ్ విభాగ్ కన్వీనర్ వెలగల సాయిరాం, బజరంగదల్ జిల్లా టోలి సభ్యులు మండ్ల హరికృష్ణ, గుజరాతి సురేష్, చమిరాజు, శివ సాయినాధ్, పరశురాం, గుప్పిలి భాస్కర్, రాంబాబు, యశ వ్వంత్‌నాధ్, జెపి జయప్రకాష్ సింగ్, బళ్లారి తేజ, ఉపేంద్ర నాయక్, జంపాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణపై ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ సంతృప్తి

**– విధ్యార్థినీలతో మాట్లాడిన ఛైర్మెన్ ప్రతాప్‌రెడ్డి – చక్కగా చదువుకోవాలని పిలుపు**

**మంత్రాలయం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాల నిర్వహణపై రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ చిత్తా ప్రతాప్‌రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల పరిసరాల పరిశుభ్రత,ఆహార నాణ్యత,కూరగాయల నిల్వలు,విధ్యార్థినీల విద్య తదితర అంశాలపై ప్రిని స్పల్ శాంతిని అడిగి తెలుసుకున్నారు.బుధవారం మండలంలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, డీలర్‌షాపులను ఛైర్మెన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులోభాగంగా కెజిబివి పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ విధ్యార్థినీలను ప్రత్యేకంగా అడిగారు.అయితే పాఠశాలలో సమస్యలు లేవంటూ విధ్యార్థినీలు సమాధానం ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఆహారంనాణ్యతగా ఉన్నట్లు గుర్తించారు. కూరగాయలు, ఆకుకూరలు, కోడిగుడ్లు,బియ్యం,మంచినూనె తదితర వస్తువులను గమనించారు.అయితే అన్నింటిలో ఎటువంటి లోపాలు లేనట్లు తెలుసుకున్నారు.మంచిగా చదువుకొని తల్లిదండ్రలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఛైర్మెన్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ రవి,ఎంఈఓలు మొయినుద్దీన్,రాఘన్న,ఐసిడిఎస్ పిడి నిర్మల,సిడిపిఓ నరసమ్మ,సూపర్‌వైజర్‌లు భాగ్యలక్ష్మిభాయి, నాగలక్ష్మి,సివిల్ సప్లై అధికారి రాజారఘువీర్,డిప్యూటీ డిఈఓ వెంకటరమణరెడ్డి, ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్‌ను వాడి విత్యుత్ బిల్లులు తగ్గించుకోండి



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్‌ను అమర్చుకోని విద్యుత్ అదా చేయడముతో పాటు బిల్లులు కూడా తగ్గించుకోవచ్చు విద్యుత్ ఈఈ శ్రీనివాసరెడ్డి అర్డిఓ కెపి నరసింహులు సూచించారు. గురువారము స్థానిక వెలుగు ఎపియం చంద్రశేఖరు అద్యక్షతన సోలార్ రూఫ్ టాప్‌పై అవగాహణ కార్యక్రమము నిర్వహించారు.ఈసోలార్ రూఫ్ టాప్‌ను కేంద్రము ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. కావున గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఇంటికి సోలార్‌రూఫ్ టాప్‌ను అమర్చుకోవాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో యంపిడిఓ వరప్రసాదరావు, ఎడిఈఓ సతీష్‌కుమారరెడ్డి ఈఓర్డి ప్రకాశ్‌నాయకుడు విద్యుత్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## పలువురికి నోటీసులు జారీచేసిన ఛైర్మెన్

**మంత్రాలయం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలువురి అధికారులకు రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ప్రతాప్‌రెడ్డి బుధవారం నోటీసులు జారీ చేశారు.రాష్ట్ర పర్యటనలో భాగంగా మండలంలోని మాధవరం,రచ్చుమర్రి,మంత్రాలయం,చిలకలడోణ గ్రామల్లో ఛైర్మెన్ పర్యటించారు. పాఠశాలలు,ఆంగన్‌వాడి కేంద్రాలు,డీలర్‌షాపులు తనిఖీ చేశారు.మాధవరంలోని ఒకటో నంబర్ అంగన్ వాడి కేంద్రంలో రికార్డులు సక్రమంగాలేకపోవడంతో సూపర్‌వైజర్ నాగలక్ష్మికి నోటీసులు ఇచ్చారు.అదేవిధంగా మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధ్యార్థులకు వడ్డించే మధ్యహ్న భోజనంలో మంచినూనె తక్కువగా వాడడంతో వంట ఏజెన్సీకి నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సరైన సంజాయిశీ ఇవ్వాలన్నారు.లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## వసంతోత్సవంతో వైభవంగా ముగిసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వాములవారి తిరుణాల

**పగిడ్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** పగిడ్యాలలో వెలసిన శ్రీలక్ష్మిచెన్నకేశస్వాములవారి తిరుణాల బుధవారం వసంతోత్సవంతో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని రంగులు చల్లుకుని ఆనందోత్సవాల్లో మునిగితేలారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామసంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్రమాస శుద్ద నవమీ అదివారం 6వతేదీ మధ్యాహ్నం 12గంటల నుండిద 1గంట వరకు అభిజిత్‌లగ్నశుభపుష్కరాంశము నందు శ్రీలక్ష్మిచెన్నకేశస్వామి, శ్రీసీతారాముల కళ్యాణోత్సవంకన్నుల పండుగగా జరిగింది. కీ.శే. పుల్యాల చరణ్‌రెడ్డి రెడ్డి జ్ఞాపకార్థం రెడ్డి యూత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. 7న సాయంత్రం రథోత్సవంలో సమీప గ్రామాల నుంచి అశేషప్రజానికం పాల్గొనడంతో పురవీదులు జనంతో కిక్కిరిసిపోయాయి. రైతుసంఘం ఆధ్వర్యంలో దాతల చేతులమీదుగా నిర్వాహకులు బొబ్బిటి నాగేశ్వరెడ్డి, పుల్యాల శివరామిరెడ్డి, రాయపు వెంకటరామిరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి పొట్టేళ్ల యజమానులకు, అదేవిధంగా సీనియర్ విభాగంలో వృషభరాజముల బలప్రదర్శనపోటీలలో విజేతలైన వృషభరాజముల యజమానులకు నగదు బహుమతులను ప్రధానం చేశారు. తిరునాల సందర్భంగా ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నందికొటూ్కరు రూరల్ సిఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో బందో బస్తు నిర్వహించారు.

## దౌర్జన్యం చేసే వ్యక్తులు మేము కాదు..!

**– అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు**

**ఆదోని అర్బన్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త**




పట్టణంలోని కెకెబి ఫంక్షన్‌హాల్ సమీపంలో ఉన్న అభ్యుదయ దళిత సేవా సంఘంకు కేటాయించిన 40సెంట్ల స్థలాన్ని ఇది మాది అని చెప్పడం సరైంది కాదని అభ్యుదయ దళిత సేవా సంఘం సభ్యులు రంగన్న,లక్ష్మినారాయణ, చంద్రమోహన్,కుంకనూరు వీరేష్, నరసన్న, గంగాధర్‌లు అన్నారు. బుధవారం స్థానిక అభ్యుదయ దళిత సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 559 ఏ,బి,సి నందు 50సెంట్ల స్థలాన్ని అప్పటి మున్సిపల్ కౌన్సిల్‌లో అంబేద్కర్ భవనం నిర్మించుటకు పెట్టిన అర్జీలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించి స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు అభ్యుదయ దళిత సేవా సంఘం ఆద్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం,దామోదరం సంజీవయ్య,బాబు జగ్జీవన్ రామ్‌లకు సంబంధించిన పుస్తకాలను జీవిత చరిత్రలను అందరికి తెలిసేలా లైబ్రరీ మాదిరిగా ఏర్పాటు చేశామన్నారు. అలాగే మహనీయుల జయంతిలు,వర్ధంతిలు నిర్వహించి వారిని స్మరించుకుంటున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది దీనిని దుష్ప్రచారం చేస్తూ వక్ఫ్‌బోర్డు స్థలంలో దేవాలయాలు నిర్మిస్తున్నారని ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమన్నారు. అయితే ఈ స్థలంపై గతంలో కొంతమంది కేసు వేసినప్పటి నుండి ఎలాంటి కట్టడాలు కానీ ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు కానీ చేయడం లేదని కావాలనే కొంతమంది దీనిని కొన్ని వర్గాలకు గొడవ పెట్టాలనే రీతిలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇలా చేయడం సమంజసం కాదని దీనిని అందరు గమనించాలన్నారు. ఎవరో తమ స్వలాభాల కోసం చేసే ప్రచారాలు అని ఇవి నమ్మకూడదని అభ్యుదయ దళిత సేవా సంఘం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదండ,గంగప్ప,అశోక్,చరణ్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వి కేర్‌తో బి కేర్ ఫుల్ - ఏఐవైఎఫ్

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

హెయిర్ అండ్ స్కిన్ పేరుతో వి కేర్ సెంటర్ యాజమాన్యం కల్చరల్ బ్రోచర్లతో అందమైన వీడియోతో యువతను అకర్శించేలా తప్పుడు ప్రకటనలు ఇస్తు వి కేర్ కి వెళ్లిన వారిని బురిడి కొట్టిస్తున్న సంస్థపై చర్యలు తీసుకోవాలని వి కేర్ లాంటి సంస్థతో బి కేర్‌ఫుల్‌గా యువత ఉండాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కొత్తబస్టాండ్ దగ్గరలో ఉన్న వికేర్ సెంటర్ ఎదురుగా అందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్నలు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా చర్మవ్యాధులు నయం చేస్తామని తప్పుడు ప్రకటనలు ఇస్తు యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వి కేర్ సెంటర్ రాష్ట్రవ్యాప్తంగా 72 బ్రాంచిలను ఏర్పాటు చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వైద్యం చేస్తు ప్రజలను మోసాలకు గురిచేస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. వి కేర్ సెంటర్‌పై చర్యలు తీసుకునేంతవరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖీలు, శివ, మద్దిలేటి, కాశీం, కృష్ణ, రవి, బాబ్జి, శివరాముడు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# కాలకూటమి.. చక్రబంధనం..!

- బతుకుబండికి భరోసా కరువు..
- వాహనమిత్ర లేదు..చలనాల మోత తప్పలేదు..
  ఆటో డ్రైవర్ల ఆవేదన
- పథకం అటకెక్కించిన కూటమి ప్రభుత్వం

అబద్ధాల విషవలయం చుట్టుముడితే ఆకాశానికి నిచ్చెన వేసి ఆశల పల్లకిలో ఊరేగిస్తే అరచేతిలో వైకుంఠం చూపితే నిజమని నమ్మిన వాహనదారులు కాలకూటమి చక్రబంధనంలో చిక్కుకున్నారు. అది మాయ చక్రమని తెలుసుకునేలోపు నిగురుకప్పిన మోసం నిలువునా ముంచేసింది. బతుకుబండి ఆగేలా చేసింది. బంగారు భవితను అంధకారం చేసింది. ఫలితంగా ఆటో డ్రైవర్ల జీవనచక్రం ఆగిపోయింది. వివరాల్లోకి వెళితే....



**హాలహర్వి, ఏప్రిల్09, ప్రభాతవార్త;**
కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అటకెక్కించింది. మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో దాదాపు 600కు పైగా ఆటోలు ఉన్నాయి. నిరుపేద నిరుద్యోగ యువకులు ఆటోలు తెచ్చుకుని ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పథకం కింద యేటా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వాహనమిత్ర పథకం రద్దు చేసింది. దీంతో ఆటో కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

**- వాహనం నడపలేని దుస్థితి**

మండలంలోని ఆటో, మ్యాక్సీ క్యాబ్ నడుపుకుంటూ దాదాపు 1500 మంది జీవనం సాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వాహనమిత్ర పథకం రద్దు చేయడంతో జీవనం భారంగా మారిందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. గతంలో అపరాధ రుసుం రూ.130 ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1050 పెంచింది. రోజువారి సంపాదన ఆటో డ్రైవర్లు రుసుము చెల్లించడానికి కూడా సరిపోవడంలేదని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. ఆర్థిక సాయం అందించక పోయినా పర్వాలేదు.. తనిఖీల పేరుతో జరిమానాలు విధించకుండా ఉంటే చాలని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు.

**ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించాలి**

**- నారాయణస్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, ఆలూరు**

వాహనమిత్ర పథకం ద్వారా గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు యేటా రూ.10 వేలు ఆర్థిక సాయం వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారింది. తనిఖీల పేరుతో అధిక రుసుము వసూలు చేయడంతో వారి సంపాదన రుసుములు చెల్లించడానికే సరిపోతుంది. ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులకు ఆర్థిక సాయం అందించాలి.

**తప్పని ఆర్థిక భారం**

**- బాలన్న, ఆటో కార్మికుడు, నగరడోణ గ్రామం**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆటో మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు యేటా రూ.10 వేలు వచ్చేది. ఆ డబ్బులు మా అవసరాలకు ఉపయోగడేవి. మాకు ఆర్థికంగా ఊరట కలిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాహన మిత్ర పథకం నిలిపివేసింది. రోజు సంపాదన రుసుములు చెల్లించడానికే సరిపోతుంది. దీంతో జీవనం కష్టంగా మారింది.

**ఆటో బయటకు తీయాలంటే భయం వేస్తోంది :**

**- శీను, ఆటో డ్రైవర్, హత్తిబెళగల్ గ్రామం**

నేను 20 సంవత్సరాల నుంచి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వాహనమిత్ర పథకం ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం వచ్చేది. ఇప్పుడు రావడం లేదు. రుసుము అధికంగా వసూళ్ల చేస్తున్నారు. సంపాదన కూడా లేదు. ఆటో బయటకు తీయాలంటే భయమేస్తోంది. ప్రభుత్వం ఆదుకోవాలి.

## వైభవంగా శ్రీ రంగనాథ స్వామి నాగేంద్రుని సేవ



**తర్తూరు (జూపాడుబంగ్లా), ఏప్రిల్ 9, ప్రభాతవార్త**
శ్రీ తర్తూరు రంగనాద స్వామి క్షేత్రంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లువిరిశాయి. శ్రీ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 6 తేది నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అందులో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి నాగే ంద్రుని సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. రంగనాథ స్వామి ఉత్సవమూర్తులను పల్లికిలో కూర్చోండబెట్టి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈఓలు శాయికుమార్ యాదవ్, వెంకటరమణలు స్వామి వారి పల్లకిని దేవాలయం నుండి బయటి వరకు మోశారు. గోవింద నామస్మరణ.. మేళతాళాలు మోగుతుండగా నాగేంద్రుని సేవ నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి నాగేంద్రుని వాహనంపై దర్శనంతో భక్తులు పరవసించిపోయారు. పాత రంగస్వామి దేవాలయం వరకు నాగేంద్రుని ఉత్సవం కొనసాగింది. శ్రీ స్వామి వారికి భక్తులు అడగడుగున నీరాజనాలు పలికారు.

## వేదింపులకు గురి చేసిన విఆర్వోలపై విచారణ చేపట్టిన ఆర్‌డివో

**- విచారణ నివేదికను కలెక్టర్‌కు అందిస్తాం**



**కోడుమూరు,ఏప్రిల్ 9, ప్రభాతవార్త ః**
12 ఏళ్ల పాటు కుటుంబ వారసత్వంగా రావాల్సిన భూమి కోసం కోర్టు మెట్లెక్కిన చాకలి హైమావతికి కోర్టులో నెగ్గిన విషయం తెలిసిందే. ఆ తరువాత తనకు దక్కిన భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని కోరుతూ కోడుమూరు తాహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు విఆర్వోలైన నారాయణ, వెంకటరమణ, పరమేష్‌లు కాలయాపన చేస్తూ లైంగిక వేదింపులకు గురిచేస్తున్న విషయంపై సాక్షాత్తు తాహశీల్దార్ దగ్గరే ఆ మహిళ బయట బయలు చేయడం గమనార్హం. అంతే గాక ఆ ముగ్గురు విఆర్వోలతో పాటు తాహశీల్దార్ కూడా తన తగ్గర నగదు తీసుకున్న విషయాన్ని కూడా బహిర్గతం చేయడం విదితమే. ఈ విషయంపై బుధవారం పత్రికల్లో వచ్చిన కథనాలతో పాటు సోషల్ మిడియాల్లో హల్ చల్ అయ్యాయి. ఈ మేరకు స్పందించిన కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ బుధవారం మధ్యాహ్నం కోడుమూరు తాహశీల్దార్ కార్యాలయం చేరకొని విచారణ చేపట్టారు. ఈ విచారణలో హైమావతికి కోర్టు నుంచి వచ్చిన తీర్పును పరిశీలించారు. ఆ తరువాత ఆ మహిళ వారసత్వపు కుటుంబ సభ్యులను విచారించారు. అనంతరం కోర్టు తీర్పు ప్రకారం హైమావతికి లభించిన భూమిని ఆన్‌లైన్ చేసేందుకు సహకరించని విఆర్వోలపై వచ్చిన అవినీతి ఆరోపణలతో పాటు లైంగిక వేదింపుల విషయంపై ఆ మహిళను విచారించారు. అనంతరం ఆర్డీవో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తాను చేపట్టిన విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

## పత్తికొండ రైతు బజార్ ఉపయోగం లేదు

**పత్తికొండ,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**
పట్టణంలో రైతు బజార్ ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని ధుర్వినియోగానికి ప్రభుత్వాలు మారిన రైతు బజార్‌ను మాత్రం అధికారులు నిర్లక్ష్యం వలనే రైతు బజారు నిర్మాణం చేపట్టిన ఓపెనింగ్‌ను చేయలేక పోతున్నారన్నారు. లక్షల రూపాయలు వృధా రైతు బజార్‌కి అధికారులు ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం అవుతుంది. పత్తికొండ పట్టణ ప్రజలు చిన్న వ్యాపారస్తులు రోడ్లపై వ్యాపారాలు చేస్తున్నారు. రైతు బజార్లో మాత్రం భవనాలు గదులు కట్టిన ప్రయోజనం లేకపోయింది. రైతు బజార్‌కు సంభంధించిన అధికారులు కన్నెత్తి కూడా చూడకుండా వ్యవహారిస్తున్నారనే ర్చ జరుగుతుంది. ఏ అధికారి వచ్చి రైతు బజారును ప్రారంభించలేక పోయారని విమర్శలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం అయిన రైతు బజార్‌ను ప్రారంభించాలని పత్తికొండ ప్రజలు కోరుతున్నారు.




## మే 16న వివాహం చేసుకోదలిచిన వారికి నగదు పారితోషకం

**: రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**




**కర్నూలు విద్య, ఏప్రిల్ 9, ప్రభాతవార్తః**
తన జన్మదినాన్ని పురస్కరించుకొని మే 16వ తేదిన వివాహం చేసుకునే జంటలకు రూ.80 వేలు ఆర్థికసాయం అందించడం జరుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ తెలిపారు. వివాహ పారితోషకం అందుకునే వారి కొరకు అప్లికేషన్లు అందుబాటులో ఉంచిన కార్యాలయాన్ని మౌర్య ఇన్ నందు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా గత 30 సంవత్సరాలుగా సామూహిక వివాహాలు నిర్వహిస్తు వస్తున్నామని భవిష్యత్తులో కూడ ఈకార్యక్రమం కొనసాగిస్తామన్నారు. వివాహం చేసుకునే వధూవరులలో ఒకరు కర్నూలు నియోజకవర్గ పరిధిలోని కానీ లేక పంచలింగాల, ఈతాంద్రపాడు, గొందిపర్ల పూలతోట, దేవమడ, దొడిపాడు గ్రామాలకు చెందిన వారై ఉండాలన్నారు. అన్నికులాల వారు మరియు ముస్లీం, క్రైస్తవులు కూడ వివాహాలు చేసుకొని పారితోషకం పొందడానికి అర్హులేనని ఆయన తెలిపారు. పారితోషకానికి ధరఖాస్తు చేసుకునేవారు తమకు ఎటువంటి దుర అలవాట్లు లేవని భవిష్యత్తులో చెడు అలవాట్లకు బానిసలు కామని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని టీజీ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వధువరులు ఇరువురు మేజర్లు అయి ఉండాలని వారికి నగదు పారితోషకంతో పాటు తాళిబొట్టు, కాలిమెట్టలు, పట్టువస్త్రాలు అందజేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో దాశెట్టి శ్రీనివాసులు, వాయుగుండ్ల సుబ్బరావు, కె రామస్వామి, శ్రీకాంత్, బాలయ్య, పాల్‌రాజ్, హార్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**- రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్**

**నంద్యాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ప్రతినిధి**



గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలోఈనెల 10న బొమ్మలసత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహిస్తున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం(రాజ్‌టాకీస్)నందు జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టరును జిల్లా సి ్కల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీకాంతరెడ్డి, మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, ఎంఇ గుర్రప్ప, కో ఆరి ్డనేటర్ బాలవీరభద్రారెడ్డితో కలిసి మంత్రి ఎన్ఎండి.ఫరూక్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యవకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేళాలో 14కంపెనీలు పాల్గొనబోతున్నాయన్నారు. సుమారు 600కుపైగా ఉదో ్యగావకాశాలు కల్పిస్తున్నారన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతినెల జాబ్‌మేళాను నిర్వహిస్తామన్నారు. 20లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాల్లో ఇవ్వాలన్నదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారాలోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. తనకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడ నంద్యాలకు తీసుకువచ్చి జాబ్‌మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తెదేపా నాయకుల ఫిర్యాదు



**వెల్దుర్తి,ఏప్రిల్9,ప్రభాతవార్త :** రాపా ్తడు నియోజకవర్గంలో పర్యటన సందర ్భంగా ఏపి మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని మండల తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు అన్నారు.ఈ విషయంపై బుధవారం ఆయన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సిఎంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## అధికారులు జవాబుదారి తనంగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే గ్రీవెన్స్‌కు 40 ఫిర్యాదులు**



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 9, ప్రభాతవార్తః**
అధికారులు ప్రజలకు జవాబుతనంగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని నంది కోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పాములపాడు తహశీల్దార్ కార్యాలయం నందు ఎమ్మెల్యే గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయి ప్రజల నుండి స్వయాన ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట ్లు తెలిపారు. వివిధశాఖల అధికారులు వారి వారి సమస్యలతో ప్రజలు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహారించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని తెలిపారు. వివిధ గ్రామాల నుండి 40 వినతులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా భూ సమస్యలపైనే ఎక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. రెవిన్యూ వారు సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎర్రగుడూరు టిడిపి మండల నాయకులు హరినాథ్‌రెడ్డితో పాటు ఎర్రగూడూరు గ్రామ రైతులు ఎస్ఆర్ఎంసి (తెలుగుగంగ) కాల్వ విస్తరణ పనుల్లో భాగంగా గత 20 సంవత ్సరాల శాంతినిలయం వద్ద సూపర్ ప్యాసెజ్ బ్రిడ్జి నిర్మించకపోవడంతో దాదాపు 200 నుండి 500 ఎకరాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. లింగాల గ్రామ టిడిపి నాయకులు స్వాములతో పాటు లబ్దిదారులు గత టిడిపి ప్రభుత్వం నుండి ఇంతవరకు హౌసింగ్ బిల్లులు పడలేదని సమస్య పరిష్కరించాలని వినతి అందించారు. ఇస్కాల గ్రామ టిడిపి నాయకులు లింగస్వామితో పాటు ప్రజలు కంబాలపల్లి, ఇస్కాల మధ్య ఉన్న భవనాశి నదిపై బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే స్పందిస్తు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సుభద్రమ్మ, ఎలక్ట్రికల్ ఏడి రామసుబ్రమణ్యం, అ గ్రికల్చర్ ఏడిఎ ఆంజనేయ, ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌బాబు వివిధ శాఖల అధికారులు టిడిపి మండల నాయకులు బి వెంకటేశ్వర్‌రావు, హరినాథ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, గోవిందు, లక్ష్మికాంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, స్వాములు, రాంచౌదరి, కృష్ణయ్య, ఉపేంద్ర వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సోదర భావంతో పండుగలను ప్రశాంతంగా జరుపుకోండి

**: సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్,డీఎస్పీ వెంకట్రామయ్య**



**హోళగుంద, ఏప్రిల్ 9,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ సోదర భావంతో పండగలను జరుపుకోవాలని, ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకుందామని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం హోళగుంద పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పీస్ మీటింగ్ వారు మాట్లాడుతూ ఏప్రిల్ 12వ తేదీ శనివారం నాడు హనుమాన్ శోభాయాత్ర ఈ సమావేశానికి ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, పత్తికొండ ఎస్ డి పి ఓ వెంకటరామయ్య,ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, హోళగుంద తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో విజయలలిత,హోళగుంద మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఎస్సై దిలీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య లు మాట్లాడుతూ భారతదేశం భిన్న మతాల, భిన్న సంస్క ృతుల సమ్మేళనమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కుల మతాలతీతంగా సోదరభావంతో ఒకరి సంస్క ృతులను మరొకరు పరస్పరం గౌరవిస్తూ ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. సోదర భావాన్ని, ఉదారతను పెంచడానికే మా జీవితంలో పండగలు జరుపుకుంటామని, పండుగల సమయంలో ఎవరికి ఇబ్బందులు కలగజేయకుండా, శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో ఒక చిన్న సంఘటన వల్ల యువకులు ఎంతగానో నష్టపోయారని, పండుగల సమయంలో అవాంఛనీయ సంఘటనలు ఎదురవడం వల్ల కేసులు నమోదు అయితే, విద్యార్థులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కాబట్టి అన్నీ మతాలను, సంస్క ృతులను గౌరవిస్తూ పండగలు నిర్వహించుకోవాలని అన్నారు. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా నిర్వహించే ర్యాలీకి నిర్ణయించిన రూట్ మ్యాప్ నందు ఇతర మతాలకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సమయపాలన పాటిస్తూ ర్యాలీ నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు,యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గ్రామ సేవకుడికి గాయాలు

**మంత్రాలయం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు శంకర్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. వివరాల మేరకు గ్రామ సేవకుడు స్కూటర్‌పై చిలకలడోణ గ్రామంనుండి ఎమ్మిగనూరుకు వెళుతుండగా ఒక్కసారిగా స్కూటర్ అదుపుతప్పి కింద పడింది. ఈసంఘటనలో గ్రామ సేవకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గ్రామ సేవకుడికి చికిత ్స అందిస్తున్నారు.



## అంగరంగవైభవంగా ధ్వజస్థంభ, శిఖరప్రతిష్ఠ వేడుకలు



**రుద్రవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ధ్వజస్థంభ, శిఖర కలశస్థాపన వేడుకలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల లోపు వృషభలగ్నంలో యంత్ర ప్రతిష్ఠ, శివాలయ శిఖర ప్రతిష్ఠ, ఆంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్ఠాపన, అనంతరం ధ్వజస్థంభప్రతిష్ఠ కార్యక్రమాలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు పూర్ణాహుతి, కక్ష జ్వాలదర్శనం, యజమానాభిషేకం, ఆశీర్వచనం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిష్ఠ సందర్భంగా శ్రీరామకోటి రచయిత బోయచెన్నయ్యను, ఆయన రాసిన శ్రీరామకోటిపవిత్ర గ్రంథాలను గ్రామంలో మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం ఆలయం వద్దకు స్వాగతించి శ్రీరామకోటి గ్రంథాలను భద్రపరిచారు. పురాణాల ప్రకారం శ్రీరాముడు గ్రంథాలలో ఎల్లవేళలా కొలువై ఉండి గ్రంథాలను దర్శించుకున్న భక్తులను దీవించి వారికి కోరికలను తీరుస్తారని నమ్మకమని రామకోటి రచయిత చెన్నయ్య, ఆలయ నిర్వాహకులు తెలిపారు. వేడుకల సందర్భంగా హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## బాల్య వివాహాలను ప్రోత్సాహిస్తే కఠిన చర్యలు

**: ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి**




**ఆత్మకూరు,ఏప్రిల్09,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి డి.నాగజ్యోతి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి సమన్వయ సమావేశానికి వివిధశాఖల అధికారులు హజరైయ్యారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌డిఓ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాల నిండి ఉండాలని అంతలోపు పెళ్లి చేస్తే దాని బాల్యవివాహం పరిగనించబడుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు వివాహం చేయడం వలన గర్బసమయంలో చాల సమస్యలు వస్తాయన్నారు. గ్రామాలలో నిరక్ష్య వ్రాసులైన మహిళలకు 8 నుంచి 10పదవతరగతి మధ్య చదువు ఆపివేసిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విదంగా గ్రామ స్థాయిలో మహిళ పోలీసులు పంచాయతీ సెక్రటరిలు, విఆర్ఓలు అంగన్‌వాడి ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిషేద చట్టం గురించి అందరికి తెలిసే విదంగా పర్యవేక్షణ కమిటిలను తప్పని సరిగ్గా వేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నిషేదం చట్టం క్రింద బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన, చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 100, 181 నెంబరులకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అలాంటి వారి పేర్లు అధికారులు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేసిన ప్రోత్సాహించిన హాజరైన చట్టరిత్యా శిక్ష ఉంటు రూ.లక్ష జరిమాన, 2 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు పోక్స్‌చట్టం వర్తిస్తుందన్నారు. అనంతపురం జిల్లా బాల సంరక్షణ విభాగం నుంచి బాలల సంరక్షణ అధికారి శ్రీనివాసులు అధికారులకు బాల్య వివాహ నిషేద చట్టం 2006 నిబంధనలను 2023 ద్వారా తెలియజేశారు. ప్రతి గ్రామంలో వార్డులో చైల్డ్ వేల్పేర్, ప్రొటెక్షన్ కమిటిని ప్రతినెల 1, 3వ శుక్రవారం గ్రామ స్థాయిలో మహిళల సంరక్షణ కార్యదర్శి నిర్వహించాలన్నారు. బాలల సంరక్షణతో పాటు బాలికల సంరక్షణ అంతే ముఖ్యమన్నారు. పిల్లలను చెత్తకుప్పలు, ఎక్కడైన పారవేసిన పిల్లలను మహిళ అభివృద్ధి శిశు సంక్షేమశాఖ జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నడుపుతున్న ప్రత్యేక దత్తత కేంద్రంలో ఉంచి ప్రభుత్వ సంస్థ సిఆర్ఏ నిబందనల ప్రకారం పిల్లలను మంచి కుటుంబాలకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు నిర్మూలించేందుకు సమన్వయ కమిటి వేసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, తహశీల్దార్ రత్నరాధిక, కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి, వెలుగు ఏపిఎం కోఆర్డినేటర్ పుల్లయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి, డిప్యూటి డెఎంహెచ్ఓ, వైద్యశాల సూపరిడెంట్ రాయుడు, ఆత్మకూరు మండల ఎంపిడిఓ సుబ్రమణ్యం, మండలాల తహశీల్దారులు శ్రీనివాసులు, హెల్త్ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, ఎంపిడిఓలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శ



**బనగానపల్లె, ఏప్రిల్9, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణం కొండపేట కాలనీకి చెందిన వైసీపీ నాయకుడు సునార్ ఇగ్బాల్ ఆరోగ్య పరిస్థితి నరిగాలేకపోవడంతో నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం వారి స్వగృహానికి వెళ్లి సునార్ ఇగ్బాల్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.